తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
04 మే 2025
పేజీలు : 8

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

✧కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు హమాలీల కొరత రాకుండా చర్యలు

✧ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ,/పాలకుర్తి,మే 03(జనంసాక్షి) :** యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలోని కుర్మపల్లి , పెద్దపల్లి మండలం లోని అప్పన్నపేట, అందుగులపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలు రైస్ మిల్లుల వద్ద ధాన్యం తరలింపు కోసం అవసరమైన మేర వాహనాలు, హమాలీ కూలీలను అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం



తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పాలకుర్తి తహసిల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన స్టేట్ చీఫ్ సెక్రటరీ

**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావు శనివారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎస్‌కు మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ ప్రాథమ్యాలకు అనుగుణంగా పనిచేసేలా రాష్ట్ర యంత్రాంగాన్ని ముందుకు నడిపించాలని మంత్రి శ్రీధర్ బాబు సిఎస్ ను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులందరికీ చేర్చేలా ముందుకెళ్లాలని సీఎస్‌కు సూచించారు.

## కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,మే 03(జనంసాక్షి)** : సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యల పై ప్రజలు కలెక్టర్ ను నేరుగా కలిసే సందర్శిన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని

మిగతా 2లో

## రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులను సన్మానించిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 3 (జనం సాక్షి) :** కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతిలో రాష్ట్రస్థాయి ర్యాంక్ ప్రసాదించిన వారికి నగదు పారితోషకం అందించి సన్మానం చేశారు.ఎస్పీఆర్ స్కూల్ కు చెందిన రాష్ట్ర టాపర్ నిమ్మ అణిచిత 596, కొండ గాయత్రి ఎస్పీఆర్ స్కూల్ 590,తడుపునూరి శ్రీనిత ఎస్పీఆర్ స్కూల్ 590,బి రమేష్ ఎం జె పి ఎర్ర పహాడ్ తాడవాయి మండల్ టాపర్ 587,మౌర్య ఆనంద్ రెడ్డి, ఎం జి పి ఎర్రపాడు 581, తాడ్వాయి మండల్ టీ నిక్షియా, టిఎస్ఆర్ ఇజేఎస్. లింగంపేట్ మండల్ 581, జి బాలిక జిల్లా పరిషత్ హై స్కూల్ కల్వరాల్ 581, సదాశివ్ నగర్ మండల్.సభా తపస్సు జిల్లా పరిషత్ హై స్కూల్ మాచారెడ్డి 581, వీరిని అభినందించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.జిల్లాకు ఒకటి ఇంటర్గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు మొదలు పెట్టామన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పెంచే కార్యక్రమం చేపట్టాలని గ్రామ గ్రామాన తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా కౌన్సిలింగ్ చేయాలన్నారు.అలాగే ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి అన్నారు.ఇంత వరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏ ఇచ్చేవారు. కానీ..ఇకపై సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్‌లు ఇవ్వనున్నారని వెల్లడించారు.



## ప్రతిభావంతులకు క్రీడలతో ప్రత్యేక గుర్తింపు

■ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం

■ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

**సుల్తానాబాద్,మే 03(జనంసాక్షి) :** క్రీడలతో శారీరక అభివృద్ధితోపాటు, మానసిక ప్రశాంతత ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు.

మిగతా 2లో

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసును కమిషనర్ కు అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 3 (జనం సాక్షి)**
మున్సిపల్ నాయకత్వం శనివారం కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి కి మే 20న దేశవ్యాప్త సమ్మె నోటీసును అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కందారపు రాజనర్సు మాట్లాడుతూ సర్వతిక సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానం వ్యతిరేకంగా కార్మికులు సమ్మెలో పాల్గొనాలని నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేయద్దని కార్మికులకు బానిసలుగా మార్చొద్దని వారు హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం పెట్టుబడిదారుల కార్పొరేట్ సంస్థల ప్రయోజనం కోసం పార్లమెంట్లో లేబర్ కోడ్స్ ను ఆమోదించుకున్నది దేశ కార్మికులు వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సర్వతిక సమ్మెతో పాటు అనేక ఆందోళనలు పోరాటంతో వాటిని ప్రతిఘటించడంతో లేబర్ కోడ్స్ లను అమలు చేయలేకపోయింది గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ తగ్గినప్పటికీ తన మిత్రపక్షం అండతో మూడోసారి అధికారం లోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్పొరేట్ మిత్రుల కోసం కార్మిక వర్గం సాధించుకున్న కార్మిక హక్కులను హరిస్తున్నది దేశ సంపదలను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి కార్పొరేట్ మతోన్మాద ఎజెండాను అమలు చేస్తున్నది న్యాయపద్ధతిలో లేబర్ కోడ్ అమలను కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక 2025 మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది మే 20న జరిగే సమ్మెకు తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక భద్రత కల్పించడంలో నిర్లక్ష్యంగా ఉన్నాయి. సామాజిక భద్రత చట్టం ప్రకారం ఏ ఉద్యోగి కార్మికులైన వైద్య సదిపాయం ప్రమాద బీమా ఈఎస్ఐ గ్రాడ్యివిటీ రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ ప్రసూతి ప్రయోజనం లాంటి సదుపాయాలు కల్పించాలి. కార్మికులకు కొంత మేరకైన రక్షణ కల్పిస్తున్న ఈ 29 చట్టాలను మోడీ ప్రభుత్వం సులభతర వ్యాపారం పేరుతో వాటిని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ కు ప్రయత్నిస్తుంది. మున్సిపల్ కార్మికుల పర్మిట్ చేయాలని రెండో పిఆర్సిలో కలిసివేతను 26 వేల రూపాయలు ఇవ్వాలని చెల్లించాలని, రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళన పోరాటం నిర్వహించి సమ్మెకు సిద్ధం కాబోతున్న సమయంలో మోడీ ప్రభుత్వం వేతన చెల్లింపు చట్టం కనీస వేతన చట్టం బోనస్ చెల్లింపు సమాన పనికి సమాన వేతనం చట్టాల్లోని సారాంశం తీసివేసి వేతనాలకోడు 2019 చట్టాన్ని తీసుకురావడం కార్మిక వర్గానికి నష్టం చేయడమే కార్మికుని అవసరాన్ని ప్రతిపాదన కనసవేత్తనం నిర్ణయించాలని, 15000 లోపు వేతనం పొందేవారు సంక్షేమ పథకాలకు అర్హులుగా ఆ పైన వేతనం పొంది వారిని అనర్హులుగా నిర్ణయించింది పథకానికి ప్రభుత్వం యాజమాన్యం చెల్లించేవాడు తగ్గించి ఈ పథకాల బాధ్యత నుండి వైదొలగడానికి అనుమతించింది సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనిస వేతనం సమాన పనికి సమాన వేతనం చెల్లించని చెబుతున్నప్పటికీ ఆ అంశాన్ని గాలికి వదిలేస్తుంది ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ ప్రకారం రోజుకు ఒకవేల 176 నెలకు 4,57 రూపాయల వేతనాన్ని మోడీ ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గం పైగా వేతనతో కూడిన సెలవులు పండుగ సెలవులు వేతనాలు చెల్లించే విధానాన్ని పోరాడ సాధించుకున్న ఎనిమిది గంటలకు పని దినాలను మినయించింది. సాధించుకున్న 12గ%శీ%. గంటలకు అమలు చేయాలని, చూస్తున్నది మున్సిపల్ కార్మికుల పర్మెంటు పనికి భద్రత కనీస వేతనాలు అమలు అవుతాయని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న కార్మికుల ఆశలను మోడీ ప్రభుత్వం స్పష్టంగా సమాధి కట్టింది వివాదాల చట్టం 1947 ప్రకారం సమ్మెకు సమ్మె చేయడం అసంఘటితం కావడం సమిష్టిదార ఆకులను కాలు రాస్తున్నది గతంలో సమ్మె నోటీసు ఇచ్చిన పట్టణ రోల్ తర్వాత 42 రోజుల రోజులకు ముందుగా సమ్మెకు వెళ్లే హక్కు ఉంది దానిని 60 రోజులు ముందు సమ్మెకు వెళ్లే నిబంధనలు చేర్చి అవకాశం కల్పించింది. కార్మిక సంఘాల నాయకత్వం పైన ఉద్దేశపూర్వక కేసులు పెట్టి శిక్ష మరియు 20.000 నుండి 50.000 వరకు జరిమానా విధించేందుకు సిద్ధమైంది సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే ప్రతినిధి హక్కుల పైన మోడీ ప్రభుత్వం దాడి చేస్తున్నది కాంటాక్ట్ విధానం రద్దుచేసి ఔట్సోర్సింగ్ కార్మికుల పర్మిట్ చేయాలి ఉద్యోగ భద్రత కల్పించాలి 8 గంటలు పని చేయడానికి అమలు చేయాలి బోనస్ ఈఎస్ఐ చట్ట చట్టాలతో వేతన సీలింగ్ పెంచాలి తెలంగాణ రాష్ట్ర రెండో పియర్స్ లో కలిసివేతం 26 వేలుగా నిర్ణయించాలి మున్సిపల్ శాఖలోని వివిధ భాగాలు పనిచేస్తున్న వారి చదువు మరియు వృత్తినేతను గుర్తించి జవాన్లుగా డ్రైవర్లుగా సానిటరీ ఇన్స్పెక్టర్గా కంప్యూటర్ ఆపరేటర్ గా మొదటి



ప్రాధాన్య తెచ్చి ప్రమోషన్ కల్పించాలి కార్మికులు మరణిస్తే మట్టి ఖర్చులు నిమిత్తం 30000 ఇవ్వాలి కుటుంబాలలో ఒక ఉద్యోగం ఇవ్వాలి. ఐదు లక్షలు ఇవ్వాలి మున్సిపల్ కార్మికులందరికీ డబల్ బెడ్ రూములు ఎన్విరాన్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. పెరుగుతున్న పట్టణ విస్తరణ అనుగుణంగా కొత్త సిబ్బంది నియమించాలి కామరెడ్డి మున్సిపల్ లో గత ఆరు నెలల నుంచి చేస్తున్న కార్మికుల జీతాలు చెల్లించాలి, వారిని తిరిగి డ్యూటీలోకి తీసుకోవాలి, ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి మహబూబ్ అలీ, నాయకులు పోతారం ప్రభాకర్.ఎల్ది సాయిలు. ప్రభు శివరాజవ్వ, బొకే జ్యోతి, భాస్కర్. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# అర్చకులకు అండగా ఉంటా

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హామీ

వేములవాడ, మే 3 (జనంసాక్షి):
ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యల సాధనకు సహకరించాలని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు రాచర్ల పార్థసారథి, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం కలసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అర్చకులకు అండగా ఉంటానని మీ సమస్యల సాధనలో నా వంతు సహకారం అందిస్తానని అన్నారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ నూతన దేవాలయాలకు ధూప దీప నైవేద్య పథకం అమలు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా లో కొత్తగా ధూప దీప నైవేద్యాలకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బిట్కూరి గోపాలకృష్ణ, జిల్లా ముఖ్య సలహాదారు గొంగళ్ళ ఉమాశంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి చర్లపల్లి సీతారాములు, వేములవాడ ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు చర్లపల్లి లక్ష్మీకాంతం, దాశరధి తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ముత్తారం మే 03(జనంసాక్షి)**
ముత్తారం మండలంలోని ధర్యాపూర్ మోడల్ కళాశాలలో 2025-2026 సంవత్సరానికి గాను ఎం పి సి, బై పి సి, ఎం ఈ సి, సి ఈ సి గ్రూప్ లో ప్రతి 40 సిట్లకు ప్రవేశాలకు విద్యార్థులు నుండి దరఖాస్తులు ఈ నేల 05 నుండి 20 వరకు స్వీకరించబడతాయని కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ శనివారం తెలిపారు. ఈ దరఖాస్తులను ఆన్ లైన్ ద్వార మాత్రమే చేసుకున్న అభ్యర్థులకు సీట్లు భర్తీ అవుతాయన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు మోడల్ స్కూల్ అధికారిక వెబ్ సైట్ http://183.82.97.97/mstg, సంప్రదించగలరని, ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలోసమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవోచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏఐటియుసి ఒత్తిడితోనే..

### డిపెండెంట్ లకు ఉద్యోగ ఉత్తర్వులు అందించిన రాష్ట్ర ప్రభుత్వం..

### ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్..

**గోదావరిఖని, జనంసాక్షి :**



సింగరేణి యాజమాన్యం పై గుర్తింపు సంఘం ఏఐటియుసి చేసిన ఒత్తిడి మూలంగా మెడికల్ ఇన్వాల్యుడేషన్ ఐన కార్మికుల డిపెండెంట్లకు 35 సంవత్సరాలు దాటిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉత్తర్వులు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. సింగరేణి లో 35 సంవత్సరాలు దాటిన డిపెండెంట్ లు అర్హత కోల్పోతున్న నేపథ్యంలో గత ప్రభుత్వమే దీనిని అమలు చేస్తామని హామీ ఇస్తూ ప్రకటన చేసిందని ,కారణాలు ఏమైనా ఆ ప్రభుత్వము దీన్ని అమలు చేయలేదని ఆయన పేర్కొన్నారు. వారసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎట్టి పరిస్థితులలో దీనిని అమలు చేయించాలని గుర్తింపు సంఘంగా యాజమాన్యంపై తీవ్ర ఒత్తిడి పెంచా మని,ఈ నేపథ్యంలో గత ఆరు నెలల క్రితమే 35 సంవత్సరాలు దాటిన వారికి కూడా ఉద్యోగాలు ఇస్తామని సర్క్యులర్ జారీ చేసినప్పటికీని యాజ మాన్యం వారికి ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వలేదని ఆయన తెలిపారు. దీనిని వెంటనే అమలు చేయాలని లేనట్లయితే 40 సంవత్సరాల వయసు దాటిన డిపెండెంట్లు వారి సర్వీస్ కోల్పోతున్నారని యాజమాన్యం దృష్టికి ఏఐటియుసి తీసుకెళ్ళడం తో వెంటనే ఆఫీస్ ఆర్డర్లు ఇవ్వాలని యాజ మాన్యం నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. గుర్తింపు సంఘం ఒత్తిడి మూలంగా మరియు కార్మికుల నుండి వస్తున్న నిరసనను యాజమాన్యానికి తెలపడంతో ఉద్యోగ ఆఫీస్ ఆర్డర్లు శుక్రవారం రోజున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ బట్టి మల్లు విక్రమార్క చేతుల మీదుగా సంబంధిత డిపెండెంట్లకు ఆఫీస్ ఆర్డర్లు హైదరాబాదులో ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. మార్చి 7న జరిగిన సిఅండ్ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో జరిగిన ఒప్పందం మేరకు సింగరేణిలో పనిచేయుచున్న ప్రతి ఉద్యోగికి సొంత ఇంటి పథకం అలాగే అలవెన్స్ ల పైన పడే టాక్స్ను కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే చెల్లించాలని కోరడం జరిగిందని ఆయన అన్నారు. సింగరేణి యాజ మాన్యం వీటిని అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తానని బట్టి విక్రమార్క పేర్కొన్నారని, సాధ్యమైనంత తొందరగా ఈ పథకాలు అమలు చేయడం ద్వారా కార్మికులకు న్యాయం జరిగినట్లుగా ఏఐటియుసి భావిస్తుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో ఈ పథకాల అమలుకై ఏఐటియుసి సీరియస్ గా చిత్తశుద్ధితో పనిచేస్తుందని, కనుక గని కార్మికులు ఏఐటియుసి కృషి ని గుర్తించాలని ఆయన కోరారు.

## పదవ తరగతి టాపర్లను విద్యార్థులను సత్కరించిన
# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ మే 03 (జనంసాక్షి):** ముస్తాబాద్ కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి అత్యున్నత మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించడం జరిగింది. ఈ సంధర్భంగా ఎల్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ మీరు ఇలాగే చదివి ఉన్నత శిఖరాలను చేరాలని కోరారు మారుమూల గ్రామంలో నుండి ఇంత మంచి మార్కులు పొందడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మీకు ఎలాంటి అవసరం వచ్చినా అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు మాజీ ఎంపిటిసి గజ్జెల రాజు గుండెలీ శ్రీనివాస్ గౌడ్, ఉచిడి బాల్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి దండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వారి ధాన్యం డబ్బులు రైతు ఖాతాలో పడేది ఎప్పుడు తాడేపు ఎల్లం



**ముస్తాబాద్ మే 03 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో రైతు తాడేపు ఎల్లం మాట్లాడుతూ వరిగోసినెల దాటింది ఐకెపి సెంటర్ ఓపెన్ చేసి 25 రోజులు అవుతుంది. సెంటర్ ఓపెన్ చేసిన మొదటి రోజే నా వరి ధాన్యం 50 కింటాలు నా పేరు మీద 22 క్వింటాళ్లు మా నాన్న పేరుమీద పెట్టడం జరిగింది కానీ ఇప్పటివరకు ఓటిపి అడిగిన నాధుడు లేదు డబ్బుల ఊసునే లేదు ఆరుగాలం శ్రమించి పండించిన పంట సెంటర్‌కు తెస్తే కాంట పెట్టడానికి లారీలు డీసీఎంలు రావు డబ్బులు లేవు సొసైటీలు ఉన్నప్పుడు కొనుగోలు చేసిన మరుసాటి రోజే ఓటిపి చెప్పమని అడిగేవారు ఐదారు రోజుల్లో డబ్బులు పడేవి కానీ ఇప్పుడు 20 రోజులు గడుస్తున్న పట్టించుకున్న నాధుడే లేదు ప్రభుత్వమేమో తూకం వేసిన 72 గంటల్లోనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తాం అన్నారు కానీ అధికారుల నుంచి స్పందన లేదు పట్టించుకునే నాయకుడే లేదు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచుతుంది నెత్తి మీద కుంపటిలాగా ఎప్పుడు వర్షం వస్తుందో తెలువదు భయం భయంతో సెంటర్ దగ్గర పడిగా పలు కాస్తున్నం ఇక్కడి ఐకెపి సంఘాల వాళ్లను ఓటిపి ఎందుకు అడగడం లేదు అంటే సిస్టమ్ లాగిన్ అంతా కలెక్టర్ దగ్గర పెట్టుకున్నాడు మేమేం చేస్తాం రోజు రిపోర్ట్ ఇస్తున్నాం కానీ కలెక్టర్ ఆఫీస్ నుంచి ఎలాంటి స్పందన లేదని అని ఇక్కడ సెంటర్లో పనిచేసే మహిళా సంఘాల వాళ్ళు చెప్తున్నారు. ఇదేం పద్ధతి కలెక్టర్ గారు దగ్గరుండి చేయించాల్సింది పోయి జిల్లా మెజిస్ట్రేట్ ఇలా చేయడం ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు మా రైతుల మీద మీకు కోపం ఎందుకు రైతులు తిరగబడితే మీ అధికారుల నాయకుల పరిస్థితి ఎలా ఉంటదో ఒక్కసారి ఆలోచించుకోండి రైతు ఓపికగా ఉన్నంతవరకే రాజ్యం బాగుంటుంది. జై జవాన్ జై కిసాన్.

## రక్తదాన శిబిరానికి యువత కదిలి రావాలి :
# ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 3 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలోని వాసవి క్లబ్‌లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఆదివారం ఉదయం 09 గంటలకు కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఆఫ్ ఫెడరేషన్, వాసవి క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా రావడం జరుగుతుందని, 53 వ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేస్తున్న రక్తదాతలకు ప్రశంస పత్రాలను, స్టీల్ వాటర్ బాటిల్లను అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఉన్న రక్తదాతలు పెద్ద సంఖ్యలో విచ్చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 9492874006 నెంబర్‌కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, వాసవి క్లబ్ అధ్యక్షులు నాగభూషణం, కోశాధికారి రెడ్డిశెట్టి నాగభూషణం, మాజీ డిప్యూటీ గవర్నర్ దుద్దెల విశ్వప్రసాద్, అంతర్జాతీయ వాసవి కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్ బచ్చు రామచంద్రం లు పాల్గొనడం జరిగింది.

# డ్రగ్స్ వ్యాపారులారా పిల్లల ఉసురు బోసుకోకండి

- బిజేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ డ్యాగల సారయ్య



**సైదాపూర్ మే 3 (జనంసాక్షి):** డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగంగా మూడవరోజు అమ్మనగుర్తి, బొమ్మకల్, గోడిశాల, గుజ్జులపల్లి, ఎల్లంపల్లి, రాములపల్లి మరియు ఎలబోతారం గ్రామాలలో మండల సమాఖ్య గ్రామ మహిళ సంఘాల ఆధ్వర్యంలో గ్రామపు వీధుల్లో ర్యాలీలు చేసి తెలంగాణ సాంస్కృతిక కళాకారుల చైతన్య గీతాలు చేయగా జేఏసీ భాద్యులు డ్రగ్స్ విస్తరణ వాటి అనర్థాలను ప్రజలకు వివరించడం జరిగింది గోడిశాల గ్రామంలో జాతీయ ఉపాధి హామీ కూలిల పనిచేసే మహిళలు పురుషుల వద్దకు వెళ్లి అక్కడ ఉన్న వారితో జేఏసీ నియోజకవర్గం కోఆర్డినేటర్ డ్యాగాల సారయ్య మాట్లాడుతూ 15 నుంచి 25 సంవత్సరాల వయసున్న పిల్లలు డ్రగ్స్‌కు బానిసలై వాళ్ళ బంగారు భవిష్యత్తును నూరేళ్ల జీవితాన్ని నాశనం చేసుకుంటూ అర్ధాంతరంగా చనిపోవడం వల్ల కుటుంబాలు విచ్చినం అవుతున్నాయి. డ్రగ్స్ తీసుకున్న తర్వాత దొంగతనాలు అత్యాచారాలు చేస్తూ మానవ విలువలను మంట కల్పుచున్నారు వీటి అంతటికి కారణం అక్రమ సంపాదన కోసం వక్రమార్గంగా డ్రగ్స్ అమ్ముచున్న వ్యాపారులే కారణం అందుకు నీతిగా బతకండి డ్రగ్ అమ్మకండి పిల్లల ఉసురు తీయకండి డ్రగ్స్ వ్యాపారులను హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో వస్తున్నావా నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, ఏపిఎం కుమారస్వామి, సీసీలు శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్, గాండ్ల పద్మ, కోడూరి శ్రీదేవి, ఒగ్గే శేఖర్, రేణిగుంట్ల బిక్షపతి, వేముల జగదీష్, తాళ్లపల్లి జగన్, తాళ్లపల్లి ప్రభాకర్, ఎలా పోతారం మాజీ ఎంపిటిసి రజిత, మహిళా సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి, తెలంగాణ సాంస్కృతిక కళాకారుల వడ్లకొండ అనిల్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లోని శాన్వి రెస్టారెంట్‌కు జరిమానా



**గోదావరిఖని, (జనంసాక్షి):** రామగుండం నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు శనివారం వివిధ చోట్ల తనిఖీలు నిర్వహించి నాణ్యత లేని ఆహార పదార్థాలు గుర్తించి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లో శాన్వి ఫామిలీ రెస్టారెంట్‌కు పది వేల రూపాయలు, నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్న చంద్రబాబు కాలనీలోని దేవేందర్ కిరాణా దుకాణానికి రెండు వేల రూపాయలు జరిమానా విధించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్ సెట్ కోచింగ్ బుక్స్ పంపిణీ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 3 (జనంసాక్షి):** తెలంగాణ విద్యార్థి పరిషత్ కామారెడ్డి జిల్లాశాఖ ఆధ్వర్యంలో పాల్‌సెట్ కోచింగ్ బుక్స్ శనివారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి టీజీవీపీ జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ ఆర్‌కె కళాశాలలో విద్యార్థులకు పాలిటెక్నిక్ బుక్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి పాలిటెక్నిక్‌లో మంచి ర్యాంక్ సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీజీవీపి పట్టణ అధ్యక్షులు ఖలీల్ కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్, కార్యకర్తలు రాజు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## 509 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



**పెద్ద కొడప్గల్ మే 03 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి తాండ గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 143 ఆవులకు, 366 గేదెలకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్యశాల సిబ్బంది శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర రవీందర్, తాండ వాసులు బార్యా నాయక్, జేతిలాల్, మోన్ సింగ్, ప్రకాష్, బాలాగౌడ్, కిషన్, తదితరులు ఉన్నారు.



# పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన పప్పుల లక్ష్మికి 1.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. లక్ష్మి నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 1.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకుడు శనివారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్




**గాంధారి, మే 2 (జనంసాక్షి):** మండల కేంద్రంలో విబీ క్రికెట్ జట్టుకు శుక్రవారం ఏకలవ్య గురుకుల క్రీడా మైదానంలో టీ షర్ట్స్ అందించడం జరిగింది. ఫౌండేషన్ చీఫ్ పాట్రన్ గుగ్లోత్ సురేందర్, అదేశానుసారంగా, టీ షర్ట్స్ అందించడం జరిగిందనీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వాలీబాల్ కోచ్ లక్ష్మణ్ రాథోడ్, తెలిపారు, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను బలోపేతం చేయడమే ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం అని ఆయన తెలిపారు, నైపుణ్యం కలిగిన క్రీడాకారులకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ఆయన్ చెప్పారు, ఇప్పటికీ పలు గ్రామాల్లో వాలీబాల్ అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు కార్యక్రములో గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ మైనారిటీ నాయకుడు సల్మాన్, వ్యాయామ ఉపాధ్యాయుడు జైత్రం, పాల్గొన్నారు.

## హెూంగార్డ్ రామచంద్రంకి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు




**రాయికల్ మే 3(జనంసాక్షి):** పోలీస్‌శాఖలో హెూంగార్డ్‌గా గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామచంద్రంను జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అన్నారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వేణు పాల్గొన్నారు.

## చేతి పంపుకు మరమ్మత్తు చేయించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం చల్లపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా చేతి పంపు చెడిపోయి మరమ్మత్తుకు నోచుకోకపోవడంతో గ్రామస్తులు మంచినీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో చల్లపల్లి ప్రభుత్వ పాఠశాల వద్దగల చేతి పంపుకు మరమ్మత్తు చేయించాలని గ్రామస్తులు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌కు విన్నవించగా, స్పందించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో శనివారం మరమ్మత్తులు చేయించినారు. అసలే ఎండాకాలం కావడంతో గ్రామస్తులు మంచినీటికి ఇబ్బందులు పడుతున్న క్రమంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ స్పందించి చేతి పంపుకు మరమ్మత్తులు చేయించడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## అప్పుల బాధతో ఒకరు మృతి



**నాగిరెడ్డిపేట్,మే 3 (జనంసాక్షి):** అప్పుల బాధతో ఒకరు మృతి చెందిన ఘటన గోలిలింగాల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ.మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోలిలింగాల గ్రామానికి చెందిన పిట్ల నర్సింలు వయస్సు (30) సంవత్సరాలు. నర్సింల చెల్లెలు అయినటువంటి బావనిని గత నాలుగు సంవత్సరాల క్రితం బూరుగుపల్లి గ్రామానికి చెందిన దయానందుకు ఇచ్చి వివాహం చేయడం జరిగింది. అట్టి వివాహము సమయంలో చెల్లె బావనికి ఏడున్నర తులాల బంగారం, బడిబాసానులు పెట్టి ఘనంగా పెళ్లి జరిపించడం జరిగింది. పెళ్లి సమయంలో ఐదున్నర తులాల బంగారం మాత్రం పెట్టడం జరిగిందన్నారు. ఆ తరువాత రెండు తులాల బంగారం గురించి తరచూ అడిగేవారని చెల్లెలు వివాహాన్ని చేసిన అప్పులు మరియు మిగతా రెండు తులాల బంగారం కొనివ్వడానికి డబ్బులు లేక తండ్రి దుర్గయ్య,తల్లి పర్వావ ఇద్దరూ కామారెడ్డిలో వాచ్మెన్గా పని చేస్తున్న మృతుడు కూలినాలి చేసి చేసిన అప్పులు తీర్చలేక చెల్లెలకు ఇవ్వాల్సిన మిగతా బంగారం కొనిఇవ్వలేక జీవితంపై విరిక్తి చెంది తన ఇంట్లో ఉరివేసుకొని చనిపోయాడని దర్యాప్తులో పేర్కొనగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

## ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**ఆర్మూర్,మే 3 (జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల లోని నిరుపేద కుటుంబాలకు ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సహాయం అందించారు. 18 వ వార్డు రంగాచారినగర్‌లో ఇంతియాజ్ బి మన వరాలు తల్లిని కోల్పోయి ఆర్థికంగా దీన స్థితిలో ఉన్న అమ్మాయి పెళ్లి ఖర్చులకు, 29వ వార్డు కమల నెహ్రూ కాలనీలో తల్లిదండ్రులను కోల్పోయి చెల్లెల్ని కాపాడుకుంటూ జీవనం సాగిస్తున్న షేక్ రాయిస్ పేద కుటుంబాలకు ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్,చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి 5000 చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సందాన కర్త ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎస్ కె బబ్లూ, సయ్యద్ యూసఫ్, షేక్ పాషా,షేక్ అఖిల్ పాషా,అర్గుల్ సురేష్,సడక్ ప్రమోద్, రాంప్రసాద్, దొండి రామచందర్, రావత్రి సురేందర్, శ్రీకాంత్ గౌడ్,కిషన్ ఇంజనీరింగ్ కంపెనీ యజమాని,ఇస్తాక్ అహ్మద్ పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనం సీఎం రేవంత్ రెడ్డి

- **బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ**



**ఆర్మూర్ మే 3 (జనంసాక్షి):** ప్రజా పాలనకు నిలువెత్తు నిదర్శనం తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అని ఆర్మూర్ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఔట్ సోర్సింగ్ ముఖ్యమంత్రి అంటూ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని చెప్పారు. 10 ఏళ్ల కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడారని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి గోరి కడతారన్నారు. ఆర్మూర్ ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఆర్మూర్ లో తిరిగే పరిస్థితి లేదని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా అఖండ హరినామ సప్తహ మహెూత్సవం

- **9వతేది శుక్రవారం నిండు బిందెలు,మంగళహారతులతో దిండితో ఊరేగింపు**






**పిట్లం,మే03,(జనంసాక్షి):** మండల కేంద్రంలో గల శ్రీ విఠలేశ్వర మందిరంలో ఈనెల 3వతేదీ నుండి 10వతేదీ వరకు సప్తాహ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామభక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయం 8గంటల నుండి విష్ణు సహస్రనామ పారాయణం,అనంతరం గాథ భజన, 4గంటల నుండి ప్రవచనాలు, 6 నుండి 7 గంటల వరకు హరిపాట్, 9గంటల నుండి 10వరకు హరికీర్తన, రాత్రి 12నుండి ఉదయం 4గంటల వరకు జాగరణ, అనంతరం కాకడ హారతి కలదు అని తెలిపారు. 9వ తేది శుక్రవారం రోజున మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కలదు అని తెలిపారు. ఈ కార్యక్రమం సద్గురు చంద్రశేఖర్ మహారాజ్ దేగ్లూర్, అంతర్గామ గజేంద్ర భారతి మహారాజ్, జుక్కల్ గోపాల్ మహారాజ్, ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఆయా గ్రామాల భజన మండలి సభ్యులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమం



**హుజురాబాద్, మే 3 (జనంసాక్షి):** విద్యుత్ ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడం అత్యంత అవసరం అని హుజురాబాద్ డివిజనల్ ఇంజినీర్ (ఆపరేషన్స్) శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి, డివిజనల్ ఇంజినీర్ (టెక్నికల్, సేఫ్టీ ఆఫీసర్) ఉపేందర్ తెలిపారు. శనివారం హుజురాబాద్‌లోని మధువని గార్డెన్‌లో నిర్వహించిన విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొనని మాట్లాడారు.. విద్యుత్‌తో పనిచేసే సందర్భాల్లో ఆచరించవలసిన భద్రతా మార్గదర్శకాలను పాటించడం వల్ల ప్రాణనష్టం జరగకుండా కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు. అనంతరం అధికారులు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. విద్యుత్ సిబ్బందితో పాటు ప్రజల్లో కూడా భద్రతపై చైతన్యం పెంచే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీఇ) శ్రీనివాస్, హుజురాబాద్ సబ్‌డివిజన్ అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈలు), సిబ్బంది పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి



**ముస్తాబాద్ మే 3 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం మొరాయిపల్లె గ్రామానికి చెందిన లక్కడి నారాయణరెడ్డి కూతురు వ్యూహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి, డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర రావు, మాజీ సర్పంచులు ధర్మ రవీందర్ రెడ్డి, నిమ్మ రాజిరెడ్డి శ్రీనివాస్, పెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు

## కారు ప్రమాదంలో చింతకుంట వాసి మృతి

- భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్



**కథలాపూర్, మే 3, (జనంసాక్షి):** కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు గజా ప్రభాకర్ కుమారుడు గాజా బ్రహ్మానంద స్వామి శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మంణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం వారి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని, చిన్న వయసులో వారి అకాల మరణం బాధాకరమని అన్నారు.

## సమస్య చిన్నదైనా పెద్దదైనా తక్షణమే స్పందిస్తూ పరిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**కథలాపూర్, మే 3,(జనంసాక్షి):** కథలాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున జరిగినటువంటి జై బాపు జై భీమ్ జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా మజీద్ నుండి గుండ్లవాడ కమ్యూనిటీ హాల్, దండిగ ఇస్తారు, ఇల్లు నుండి మ్యదరి శంకర్ ఇల్లు వరకు, గడచిన ప్రభుత్వ హయాంలో తమకు ఏలాంటి సీసీ రోడ్డు కానీ, డ్రైనేజీ వ్యవస్థ పునర్నిర్మాణం గాని జరగలేదు అనే విషయాన్ని స్థానికులు మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన సత్వరమే అదే విషయాన్ని వేములవాడలి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి వివరించడం జరిగింది, ఇట్టి విషయానికి స్పందించిన లిఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సీసీ రోడ్డుకు డ్రైనేజీ పునర్నిర్మాణానికి అయ్యే ఖర్చును ఇస్టిమేషన్ వేసి ఇవ్వవలసిందిగా ఆదేశించారు, దానితో స్పందించిన అధికారులు, ఎంపీడీఓ,ఎంపీటీ ఓ ఏ,ఇ. ఏ,ఎం,సి. చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి సమక్షంలో ఆ ప్రదేశంలో అవసరమైన సిసి రోడ్ మరియు డ్రైనేజీ అవసరమున్న ప్రాంతాన్ని పరిశీలించారు అలాగే దానికి అవసరమైన ఖర్చు మొత్తాన్ని ఒకటి రెండు రోజుల్లో ఇస్టిమేట్ కాఫీ అందిస్తామని చెప్పారు, దీనితో మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి గారు స్పందిస్తూ వీలైనంత త్వరలో పనుల ప్రారంభం కూడా చేపడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో లోకల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ నుంచి చీర్యాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి.. ప్రత్యేక ఆర్టీసీ బస్ సర్వీస్ ప్రారంభం..

**గోదావరిఖని, జనంసాక్షి:**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన చీర్యాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుండి నేరుగా ప్రత్యేక ఆర్టీసీ బస్ సర్వీస్‌ను ప్రారంభించిన సందర్భంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “తీర్థయాత్రికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రత్యేక బస్ సర్వీసును అందుబాటులోకి తెచ్చాం. భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా చీర్యాల స్వామివారి దర్శనం చేసుకోవడం కోసమే ఈ చర్య” అని పేర్కొన్నారు. ఈ బస్ సర్వీస్ వలన హైదరాబాద్ నగరం నుండి వచ్చే భక్తులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలగనుంది. తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (టీ ఎస్ ఆర్ టీ సీ) ఆధ్వర్యంలో ఈ బస్సు నిత్య సర్వీస్‌గా నడపబడుతుంది. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, భక్తులు, అభిమానులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడికి నిరసనగా ఒకరోజు బందు

### ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి



గంభీరావుపేట మే 3 (జనంసాక్షి):
ఉగ్రవా దానికి వ్యతిరేకంగా పోరాడాలని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో హిందూ ఐక్యత పిలుపుమేరకు శనివారం రోజున మండల కేంద్రంలో వ్యాపారస్తులు సచ్చందంగా షాపులు బంద్ కు సహకరించినారు. అందరూ కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ప్రధాన రహదారిపై పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం పలు పార్టీల వారు మాట్లాడుతూ, పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తున్నామన్నారు. మానవాళికి వ్యతి రేకంగా జరిగే ఇటువంటి అనాగరిక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. నేటి బంద్‌ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అధ్యాపకుల ఇంటింటా ప్రచారం..



**గోదావరిఖని, జనంసాక్షి:**
స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజ్ అధ్యాపకులు వినూత్న రెండవ రోజు ప్రచారాన్ని ప్రారంభించారు, గుంజపడుగు, సుందిళ్ల, చందనాపూర్, దుబ్బపల్లి తదితర గ్రామీణ ప్రాంతాలలో తిరుగుతూ సర్కారు విద్యను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే. రమేష్ , టి.వెంకటప్పయ్య , ఎం సుమలత, జి. ధనలక్ష్మి , ఎం స్వప్న పాల్గొన్నారు.

# ఓడేడ్ గ్రామంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

### పనులను పరిశీలించిన డి ఈ ప్రభాకర్..



**ముత్తారం మే 03 (జనంసాక్షి)**
ముత్తారం మండలం ఓడేడ్ గ్రామ పంచాయతీలో శుక్రవారం రాత్రి భారీ వర్షంతో పాటు ఈదురు గాలులకు గ్రామంలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మహా వృక్షాలు కూలిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గాఢాంధకారం అలుము కుంది. వెంటనే అప్రమత్తమైన విద్యుత్ శాఖ మండల అధికారి సంతోష్ రెడ్డి తన సిబ్బంది తో విద్యుత్ సరఫరా అందించేందుకుకసరత్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈ ప్రభాకర్ విద్యుత్తును పునరుద్ధరణ పనులను శనివారం పరిశీలించారు. గ్రామపంచాయతీలో విద్యుత్తు అందించి నెలకొని ఉన్న అంధకారాన్ని తొలగించి వెలుగును ప్రసాదించటంతో, వృద్ధు లు పిల్లలు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. వేసవి తాపానికి అల్లాడిన ప్రజానీకం ఒక్క సారి గా అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షానికి,చల్లటి వాతావరణానికికొంత ఉపశమనం పొందారు.. ఈ సందర్భంగా డి ఈ మాట్లాడుతూ మండల ప్రజలకు అంతరాయం కలుగకుండా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపట్టడానికి పరికరాలు అందుబాటులో ఉంచి చర్యలు చేపట్టడం తెలిపారు.

# ఈనెల 20 నుండి దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు నహీద్ అహ్మద్ మసూర్ కు వినతి పత్రం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 3 (జనంసాక్షి)**
ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా. పరిపాలన అధికారి సహిద్ అహ్మద్ మసూర్ కు శనివారం సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం. మరియు జిల్లా సివిల్ సప్లై హమాలి కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సమ్మెలో పాల్గొనాలని అదేవిధంగా కార్మికుల 29 చట్టాలను నాలుగు కోడులుగా తీసుకురావడం జరుగుతుందని, కార్మికుల హక్కులను కాలా రాస్తున్నారని, ఆయన అన్నారు. అదేవిధంగా ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు కార్మికులకు పని పెంచడం జరిగిందని, కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26 వేల జీతం ఇవ్వాలని ఆయన అన్నారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం 16 లక్షల 35 వేల కోట్ల రూపాయలు పెట్టుబడిదారు లకు మాఫీ చేసిన చరిత్ర నరేంద్ర మోడీ దాని ప్రకారం కేంద్ర ప్రభుత్వము కాంటాక్ట్ కార్మికు లను పర్మనెంట్ చేయకుండా, కనీస వేతనాలు ఇవ్వకుండా, కార్మికులను కాంట్రాక్టు విధానంతో శ్రమ దోపిడి గురి చేస్తున్నారని, నిత్యవసర ధరలు పప్పులు పెట్రోల్ గ్యాస్ డీజిల్ పెంచిన కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని, సామాన్యులు బతికే పరిస్థితులు లేరని ఆయన అన్నారు. అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర లేక అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోలేవని రైతుల సమస్యలు పరిష్కరించకుండా నకలి విత్తనాలు నకిలీ మందులు అరికట్టాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అసంఘటి రంగా హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మరియు ప్రైవేటీపరంలో ఉన్న ఎల్ఐసి బ్యాంకు, విద్య, రైల్వే, ఆర్టీసీ, రంగాలను ప్రైవేటు అంబానీ ఆదాని లాంటి పెట్టుబడుదారుల నుండి విముక్తి చేయాలని, 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరుగుతుందని. అదేవిధంగా కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారి రాజేందర్ కు సివిల్ సప్లై హమాలీల మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి.పీ. బాల్ రాజు, ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు. ఎల్ దశరథ్. సివిల్ సప్లై హమాలీ నాయకులు జిల్లా నాయకులు ఎం కృష్ణ, సాయిలు, తెలంగాణ రైతు సంఘ జిల్లా కన్వీనర్ ఎం దేవయ్య, ఎం ప్రవీణ్, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## సిసి రోడ్డు నిర్మాణం కోసం భుమిపుజ

**ఇబ్రహీంపట్నం, మే 3 (జనంసాక్షి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శనివారం నడిమి వాడక ట్టు మున్నూరు కాపు సంఘం ప్రాంతంలో నిర్మాణం చేస్తున్న సిసి రోడ్డు కు భిఆర్ ఎస్ నాయకులు సున్నం సత్యం, మాజీ ఉపసర్పంచ్ అసతి పెద్థ రాజం లు భుమిపుజ చేసీ పనులు ప్రారంభీం చారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ మంజూరు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు రూపాయలు 4 లక్షలతో పనులు చేస్తున్నట్లు నాయకు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మా లేపు రమేష్,సున్నం రమేష్ ,మాలేపు శంకర్,భోనగిరి రాజరెడ్డి, మాలేపు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివరాహ సన్నిధిలో హనుమాన్ స్వాములకు అన్నప్రసాదం

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ దేవాలయమైన ఆదివరహ స్వామి పుణ్యక్షేత్రంలో శనివారం హనుమాన్ స్వాములకు తిమ్మాపూర్ మండలం మన్నెంపెల్లి గ్రామానికి చెందిన గడ్డం అనంతరెడ్డి, గడ్డం దేవేంద్ర, గడ్డం అశోక్, గడ్డం శృతి, గడ్డం అతిథి లు అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమంలో పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, చీర సత్యం, కొమ్ము కొమరయ్య, పొన్నం రాజు దేవనూరి చంద్రమౌళి, చందర్ సుద్దాల రామచందర్, బుర్ర రాజు, రమేష్, చింతపండు మధు, చిర్ర హరీష్ తదితరులు పాల్గొన్నారు. అన్న ప్రసాదం అందజేసిన వారికి హనుమాన్ సేవ సమితి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ



మంథని, (జనంసాక్షి) : అర్జీ త్రి ఏరియాలోని ఓసిపి టు లో పనిచేస్తున్న కోరండ్ల లింగా రెడ్డి లత దంపతుల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. వీరి కుటుంబ పరిస్థితిని చిట్టంపల్లి మహేష్ ద్వారా లయన్స్ క్లబ్ టీంకి చెప్పగానే స్పందించి సహాయం చేసిన కోరండ్ల లత లింగారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మొల్మురి శ్రీనివాస్, కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్,చిట్టంపల్లి మహేష్,కొట్టే స్వామి,కంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఒప్పందాలు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలి

## శాంతి చర్చల కమిటీ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్



**జమ్మికుంట, మే 3 (జనం సాక్షి):** జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ లో మానవ హక్కుల వేదిక రాష్ట్ర బాధ్యుడు డాక్టర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో మావోయిస్టులకు కేంద్ర ప్రభుత్వానికి మధ్య శాంతి చర్చలు కోరుతూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు శాంతి చర్చల కమిటీ చైర్మన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ హింస ద్వారా శాంతి స్థాపన జరగదని, రాజీ మార్గము ద్వారా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని,భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ద్వారా ప్రతి ఒక్కరికి జీవించే హక్కును కల్పించడం జరిగిందని, అలాంటి హక్కు నేడు ఆదివాసీ ప్రాంతాలలో ఉన్నవారికి ఉపయోగపడడం లేదని అన్నారు. స్వాతంత్రం వచ్చిన అనంతరం రాజ్యాంగ లక్ష్యాలను ప్రతి ఒక్కరు ఏ మేరకు సాధించారో తెలుసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు ల మధ్య శాంతి చర్చలు జరిగి ఆదివాసి ప్రాంతాలలో శాంతి నెలకొల్పాలని, ఇరు వర్గాల మధ్య యుద్ధ వాతావరణం నివారింపబడాలని కోరారు. ఒక సమస్యను రాజకీయంగా, శాంతియుత మార్గంలో పరిష్కరించుకోవడం ఒక గొప్ప ఆదర్శం అన్నారు. ఆ బాధ్యత రాజ్యాంగానికి లోబడి పాలించవలసిన ప్రభుత్వాలపై ఎక్కువగా ఉంటుందని వెల్లడించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన నాయకులు ప్రతి ఒక్కరికి జీవించే హక్కు కల్పిస్తామని రాజ్యాంగంలో ఉన్నప్పుడు వారికి ఎందుకు ఆ హక్కును కల్పించడం లేదని ప్రశ్నించారు. పాలకులలో నిజాయితీ లోపించిందని ప్రభుత్వాలు నడిపేది కేవలం పాలకులకు, కాంట్రాక్టర్లకు డబ్బుల సంపాదన కొరకే నని ధ్వజమెత్తారు. మావోయిస్టులు గత నెల రోజుల క్రితం శాంతి చర్చల కోసం ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ పాలిస్తున్న ప్రభుత్వం మాత్రం వారిని పూర్తిగా నిర్మూలించేందుకు పన్నాగాలు పన్నుతుందని అది సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. మావోయిస్టులకు పోలీసులకు జరుగుతున్న రణరంగంలో అమాయకులైన గిరిజనులు, ఆదివాసీలు, దళిత బిడ్డలు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులకు శాంతి చర్చల గురించి లేఖలు రాయడం జరిగిందని ఇప్పటివరకు వారి వద్ద నుండి ఎలాంటి సమాచారం అందలేదన్నారు. భూమి మీద పుట్టిన ప్రతి వ్యక్తి జీవించి ఉండాలనే లక్ష్యంతో పాలకులు పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరుపుతూ ఈ హింసాయుత ఘర్షణ వాతావరణానికి రాజకీయంగా తెరవేయాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల మధ్య శాంతి చర్చల ఆవశ్యకతపై ప్రతి గ్రామంలో, ప్రతి జిల్లాలో, ప్రతి చోట అవగాహన సదస్సును ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని, భావితరాల వారికి ఉజ్వలమైన భవిష్యత్తును అందజేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, మాజీ జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, గుంటి సామ్రాజ్యం, పింగిలి రమేష్, మిల్కురి వాసుదేవ రెడ్డి, దేశిని కోటి, పోడేటి రామస్వామి, నరహరి, సదయ్య, పుల్లూరి సంపత్ రావు, శిరీష, పొనగంటి సంపత్ ల తోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మేధావులు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపడుకుంటాం

○ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది
○ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్



**హుజురాబాద్, మే 3 (జనంసాక్షి) :** పార్టీ కోసం కష్టపడ్డ పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటామని, రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు నమిల శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డిలు తెలిపారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సాయిరూప గార్డెన్స్ లో హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నిర్మాణ,సంస్థాగత సమావేశానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని పార్టీని నిర్మాణ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలి,సంస్థాగతంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కార్యకర్తలకు వివరించారు. గడచిన కాలంలో ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తల కృషి ఫలితంగా మంచి ఫలితాలు సాధిస్తుందని ఇదే విధానాన్ని కొనసాగిస్తూ కార్యకర్తలు మరింత కష్టపడి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని ప్రణవ్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ,మహిళా పట్టణ, మండల అధ్యక్షురాలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు,డైరెక్టర్లు, ఇళ్ళంధకుంట, హనుమాన్ దేవాలయాల చైర్మన్లు ,డైరెక్టర్లు,సొసైటీ చైర్మెన్లు,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ,బ్లాక్ కాంగ్రెస్,కాంగ్రెస్ సేవాదళ్, సోషల్ మీడియా ఇంచార్జిలు, అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.





# తడగొండలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్వచ్ఛతా సేవా కార్యక్రమం

### గ్రామ పరిసరాల్లో శుభ్రతా పనులు, ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ, కృత్రిమ మేధస్సుపై నాటక ప్రదర్శన

**బోయిన్‌పల్లి, మే 03 (జనంసాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండలం తడగొండ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో మూడో రోజు కార్యక్రమాలు చైతన్యవంతంగా సాగాయి.ఈ సందర్భంగా "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమంలో విద్యార్థులు వాలంటీర్లు పాల్గొని గ్రామ వీధులు, పరిసరాలను శుభ్రపరిచి ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఓటు హక్కు ప్రాముఖ్యతపై గ్రామంలో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. "ఓటు ఓ విలువైన హక్కు %-% బాధ్యతతో వినియోగించండి" అనే సందేశంతో గ్రామస్తులను చైతన్యపరిచారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డా. మాధవి, డా. అరుణ్ బాబు, సహాయక అధ్యాపకులు డా. ప్రియదర్శిని, డా. సతీష్, విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా, విద్యార్థులు "వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు ప్రాముఖ్యత"పై నాటకం ప్రదర్శించి గ్రామస్థుల మన్ననలు పొందారు. గ్రామాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాల్సిన అవసరాన్ని ఈ శిబిరం ద్వారా స్పష్టంగా ప్రతిబింబించారు.



# జనరల్ అసిస్టెంట్ సర్ఫేస్ ఖాళీలను భర్తీ చేయాలి..

### ఆర్జి-వన్ ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్..

**గోదావరిఖని, జనంసాక్షి:**సింగరేణి ఆర్జీ-వన్ లో జనరల్ అసిస్టెంట్ సర్ఫేస్ ఖాళీలను భర్తీ చేయాలని అర్జీ.1 ఉపాధ్యక్షులు కర్రేవుల మహేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఎస్.ఓ.టు.జి.ఎం గోపాల్ సింగ్ కు మెమోరాండం అందించారు. సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్,యాదగిరి సత్తయ్య అధ్యక్షుడు,ఎతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి, కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు, సాయవేణి సతీష్ ఏరియా కార్యదర్శి, పల్లె శ్రీనివాస్, పల్లె రవి, తుంగ భూపాల్, ఎన్ గంగారం తదితరులు ఉన్నారు. రామగుండం ఏరియా.%×% పెండింగ్ లో ఉన్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఖాళీలను భర్తీ చేయగలరని కోరినారు ఏరియా హాస్పిటల్, సివిల్ డిపార్ట్మెంట్, కోల్ స్క్రీనింగ్ ప్లాంట్, ఏరియా వర్క్ షాప్, ఓసిపి5 గత పది సంవత్సరాలుగా ఖాళీలను భర్తీ చేయకుండా జాప్యం యాజమాన్యం వెంటనే భర్తీ చేయుటకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేసినారు.

# క్రికెట్ వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోండి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 3 (జనంసాక్షి)**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్,కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేములవాడలో ఈనెల 7 నుండి జూన్ 6 వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు అధ్యక్షులు ఆగంరావు,ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు తెలిపారు.ఈ శిక్షణ శిబిరంలో 13 సంవత్సరాల నుండి 23 సంవత్సరాల లోపు అబ్బాయిలు, అమ్మాయిలకు శిక్షణ ఇవ్వటంజరుగుతుందన్నారు.నేటి నుండి 6 వరకు ప్లేయర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇట్టి అవకాశాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా జూనియర్ క్రీడాకారులు అందరూ సధ్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాల కొరకు పి రాజు 9177259935 సంప్రదించాలని తెలిపారు.

## మే 4 నుంచి మే 20 వరకు రామగుండం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వేసవి శిబిరం

### జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి



**పెద్దపల్లి,మే 03(జనంసాక్షి) :** మే 4 నుంచి మే 20 వరకు రామగుండం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వేసవి శిబిరం నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం కస్తూరిబాబ్ గాంధీ బాలిక విద్యాలయంలో గర్ల్స్ కోసం 15 రోజులపాటు నాలుగు నుంచి 20 వరకు సంగీతం నృత్యం చిత్రలేఖనం కంప్యూటర్ నైపుణ్యాలు అకాడమిక్ ఎన్రీచ్మెంట్ స్పోకెన్ ఇంగ్లీష్ , గణితం, శారీరక అభివృద్ధి, యోగ వంటి వివిధ అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు వేసవి శిబిరాన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు వినియోగించుకోవాలని , ఈ అంశాలలో శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుకు రావచ్చని శిక్షణ ఇచ్చే వారికి గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు 7661023766 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్ లకు సమీక్ష సమావేశం




**పెద్దపల్లి,మే 03(జనంసాక్షి) :** జిల్లాలోని మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) మరియు ల్యాబ్ టెక్నిషియన్ లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి.మాట్లాడుతూ కీటకజనిత వ్యాదుల నియంత్రణ మరియు సీజనల్ వ్యాదుల నివారణకు తీసుకొవలసిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. ఈ మాసంలో ముందు జాగ్రత్త చర్యగా అన్ని గ్రామాలలో గల పబ్లిక్ వాటర్ ట్యాంక్ లను పరిశుభ్రం చేయించాలి అని అన్నారు. ప్రతి రోజు సరఫరా అయ్యే త్రాగు నీటిని క్లోరినేషన్ పరీక్ష నిర్వహించి రికార్డులలో నమోదు చేయాలి అని అన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్స్ నుండి నీటి నమూనాలను పరీక్ష చేయించుటకు ల్యాబ్ కు పంపియాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండుటకు అవకాశం గల గుంతలను గుర్తించి వాటిని పూడ్చి వేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హొటళ్ళల్లో పని చేయుచున్న వంట వారు మరియు ఫుడ్ సప్లయర్స్ కు వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలి అని అన్నారు మరియు వారికి హైపటైటిస్ %-% బి, టైఫాయిడ్ లాంటి రక్త పరీక్షలు చేయుటకు నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపాలని అన్నారు. వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని సీజనల్ వ్యాదులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ల్యాబ్ టెక్నిషియన్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శాంపిల్ కలెక్షన్స్ ను పెంచాలి మరియు శాంపిల్ రిజెక్టెడ్ శాతంను తగ్గించాలి అని అన్నారు. ఈ కార్యక్రమములో డాక్టర్ బి. శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ బి. రాజమౌళి, ప్రోగ్రాం అధికారి పాల్గొన్నారు.



### మున్సిపల్ సిబ్బంది బాధ్యతాయుతంగా

## తమ విధులు నిర్వర్తించాలి

### పెద్దపల్లి ఎమ్మెల్యే సి ఎచ్ విజయ రమణారావు..

**పెద్దపల్లి,మే 03 (జనంసాక్షి) :** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన పెద్దపెల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు. పట్టణంలోని అన్ని వార్డుల ఆఫీసర్లతో వారి వారి వార్డు ల యొక్క స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు ప్రతి వార్డులో మంచినీటి సమస్య, శానిటేషన్, మరియు అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది వార్డ్ అధికారులు బాధ్యతాయుతంగా వారి యొక్క విధులు నిర్వర్తించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అనేక సంక్షేమ పథకాల సర్వే సక్రమంగా పూర్తి చేసి నిరుపేదలైనటువంటి ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని అలాగే వేసవికాలం దృష్ట్యా ప్రతి ఇంటికి నల్ల నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి (టి యు ఎఫ్ ఐ డి సి)ద్వార 30 కోట్ల రూపాయల నిధులను తీసుకురావడం జరిగింది అని ప్రతి వార్డులో సీసీ రోడ్లు,మురికి కాలువల నిర్మాణం,అమృత్ 2 ద్వార 25 కోట్ల రూపాయలతో నూతనంగా మంచి నీటి 70కె ఎల్ సామర్థ్యం గల మూడు ట్యాంకులను నిర్మించడం,అన్నివార్డులో పైపు లైన్ల నిర్మాణం,ఆలాగే (డి ఎం ఎఫ్ టి)నిధులు 3.03 కోట్ల రూపాయలతో చందపల్లి,రాంపల్లి వద్ద డబల్ బెడ్ రూంల వద్ద అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుంది అని అన్నారు ప్రతి వార్డు ఆఫీసర్ మీయొక్క వార్డులో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే కమిషనర్ దృష్టికి తీసుకవచ్చి సమస్య పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారి వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు క్రీడలతో ప్రత్యేక గుర్తింపు

జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన వేసవి కోకో, వాలీబాల్ శిక్షణ శిబిరాలను పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలకు పెద్దపీట వేస్తూ అధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. సీఎం కప్పేట రాష్ట్రవ్యాప్తంగా పోటీల నిర్వహించి యువతను ప్రోత్సహించింది అన్నారు. చదువుతోపాటు క్రీడలను భాగంగా ఎంచుకోవాలన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు ఉపయోగించుకొని క్రీడల్లో రాటుదేలాలని తెలిపారు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు సుల్తానాబాద్ లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, నాయకులు గాజుల రాజమల్లు సాయిరి మహేందర్, ముత్యాల రవీందర్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, ఆమిరిశెట్టి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, అమీరి శెట్టి రాజలింగం, అంతర్జాతీయ క్రీడాకారుడు కోకో కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, వాలీబాల్ కోచ్ ప్రవీణ్ తదితరులున్నారు.



## గామ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణి..

**ఎల్లారెడ్డిపేట, మే 05,(జనంసాక్షి):** గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సిఈవో దుర్గా ప్రసాద్ ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాజెక్ట్ డెవలప్మెంట్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్, న్యూట్రిషన్ మోటివేషన్ స్పీకర్ శ్రీనివాస్ సూచనల మేరకు శనివారం ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ ముక్క శంకర్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్లో గ్రూపులుగా నిర్మాణం చేసుకున్న 10 మంది సభ్యులకి నిత్యావసర సరుకులు అందించారు. తాజా మాజీ సర్పంచ్ ముక్క శంకర్ తన స్వంత ఖర్చులతో మహిళా సంఘ భవనంలోకి కొత్త చైర్లు 25, టేబుల్స్ను స్వంత ఖర్చులతో ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పాల్, ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్, సిరిసిల్ల ప్రాజెక్ట్ డైరెక్టర్ జంగటి సాగర్, మండల న్యూట్రిషన్ కో ఆర్డినేటర్ రమ, రాజన్నపేట గ్రామ విలేజ్ కో ఆర్డినేటర్ ముక్క మౌనిక, అరిగే నరసింహులు, గ్రామ వివో అధ్యక్షులు, వీఓఏలు, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## వడ్ల తరలింపులో వేగాన్ని పెంచాలి..

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంరెడ్డి



**ఎల్లారెడ్డిపేట, మే 05,(జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిష్టంపల్లి పరిధిలో గల ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు శనివారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి మాట్లాడుతూ వడ్లను తరలించడంలో హమాలీలు ఆలస్యం చేయవద్దని హమాలీలతో మాట్లాడారు. ఒకవైపు అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉందని తూకం వేసిన వడ్ల బస్తాలను వెంట వెంట రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు తెలిపారు. లారీలు గోదాంకు వెళ్లిన వెంటనే ఒక వ్యక్తిని పంపించి ట్రక్ షీట్ తీసుకోవాలని అన్నారు. తూకంలో ఎలాంటి వ్యత్యాసం ఉండవద్దని ప్రభుత్వం ప్రకటించిన తూకానికే వడ్లను తూకం వేయాలన్నారు. సుమారు వారం రోజుల వ్యవధిలో వడ్లను తూకం వేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని దీనికి రైతులు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, గంట పందిళ్ళ శ్రీనివాస్, రైతులు, మహిళా సంఘం నిర్వహకులు పాల్గొన్నారు.

## దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**పెద్దపల్లి,మే 03 (జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం లిదారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కమాన్ బస్ స్టాప్ వద్ద (ఖాజా కిరాణం ముందు) చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి సయ్యద్ హబీబుల్లా మస్రత్ చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖాజా మరియు దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ, పెద్దపల్లి సభ్యులు పాల్గొన్నారు.




హైదరాబాద్లోని బేగంపేట అంతర్జాతీయ విమానశ్రమంలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఆఫ్ అథారిటీ ఇండియా ఎస్సీ, ఎస్టీ జాతీయ అధ్యక్షులు వెంకన్న నాయక్ ఆహ్వానం మేరకు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ఐఆర్ఎస్, ప్రత్యేక ఆహ్వానితులుగా స్వర బ్రహ్మ ఇంటర్నేషనల్ మిమిక్రీ ఆర్టిస్ట్, సినీ ఆర్టిస్ట్ జె.రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు కట్కూరి మల్లేష్, ఆరెల్లి మల్లేష్, కాదాసి స్వామిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఆఫ్ అథారిటీ ఇండియా ఎస్సీ, ఎస్టీ జాతీయ అధ్యక్షులు వెంకన్న నాయక్ శాలువా కప్పి సన్మానించారు.



## మున్సిపల్ కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి,మే 03(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం పారిశుధ్య కార్మికులకు బట్టలు మరియు ఈ.ఎస్.ఐ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పారిశుధ్య కార్మికులకు బట్టలు, కార్డులను అందజేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణరావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మే డే రోజు నిర్వహించవలసిన ఈ కార్యక్రమం, అనివార్య కారణాలవల్ల ఈరోజు నిర్వహిస్తున్నామని తెలుపుతూ మేడే అంటే కార్మికులు హక్కుల కోసం పోరాడి సాధించుకున్న రోజు అని అన్నారు. పారిశుధ్య కార్మికులు కష్టపడి పని చేస్తున్నారని, వారి పని విధానాన్ని మెరుగుపరుచుకొని, విధులు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్లాస్టిక్ కవర్లను, చెత్తను కొందరు పట్టణ ప్రజలు డ్రైనేజీలో, వ్యాపారులు రోడ్లపై వేస్తున్నారని దీనివల్ల పారిశుధ్య కార్మికులకు ఇబ్బంది అవుతుందని వారు చేసే పని మనం కూడా చేస్తే వారి కష్టం విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. పట్టణంలో వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా వాటర్ మేనేజ్మెంట్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అర్హుల జాబితాలో పేరు ఉండి, ఇంటి స్థలం ఉన్న పారిశుద్ధ్య కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మరియు మున్సిపల్ సిబ్బంది మరియు మాజీ కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తరలింపు

# వేగవంతం చేయాలి

**- ధాన్యం కొనుగోలు పురోగతి పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,మే 03(జనంసాక్షి) :**
యాసంగి పంట కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పురోగతి పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరం లిఫ్ట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు జిల్లాలో 15 వేల క్వింటాళ్ల ధాన్యం కూడా లిఫ్ట్ చేయడం లేదని, అకాల వర్షాలు కురిస్తే అనవసరంగా నష్టం వస్తుందని, హమాలీల కొరత లేకుండా చూసి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల సమస్య అధికంగా ఉంటుందని, ప్రతి కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లుల వద్ద అవసరమైన మేర హమీలీలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి కొనుగోలు చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా కోత విధించవచ్చని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అధికంగా ఉందని , గతంతో పోల్చితే దిగుబడి ముందుగానే వస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి ఓ శ్రీ మాల, డి ఎ వో ఆదిరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధ వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు కృషి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,మే 03(జనంసాక్షి) :**
కృత్రిమ మేధా సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కృత్రిమ మేధ వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.కృత్రిమ మీద వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణ అంశం పై తీసుకునే చర్యల గురించి నీర్ ఇంటరాక్టివ్ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్, రామగిరి, మంథని ,ముత్తారం మండలాల్లో ఉన్న ఆవుల ఆరోగ్య పరిరక్షణకు ప్రయోగాత్మకంగా కృత్రిమ మేధ ను వినియోగించుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 4 మండలాల్లో ఉన్న ఆవుల వివరాలు, వాటి యజమాన్య రైతుల వివరాలు సేకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆవులను పరిశీలించి కృత్రిమ మేధను వినియోగిస్తూ ఆవులకు వచ్చే గాలికుంట, లంగ్ ఇన్ఫెక్షన్ మొదలగు రోగాలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందజేయడం ద్వారా ఆవుల సంరక్షణకు బాటిల్ వేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్,మీరు ఇంటరాక్టివ్ సంస్థ సీఈఓ జయశంకర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మే 5 నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సులో నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**ఎలిగేడు/పెద్దపల్లి,మే 03(జనంసాక్షి) :**
ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం పైలెట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు మే 5 నుంచి మే 19 వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లిరాష్ట్ర ప్రభుత్వం పెద్దపెల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించిందని కలెక్టర్ తెలిపారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ప్రత్యేక అధికారిగా ఉంటూ పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో డబ్బు చాటింపు ద్వారా ప్రచారం చేయాలని, రెవెన్యూ సదస్సుల అంశం ప్రతి ఒక్కరికి తెలిసేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్,ఎలిగేడు తాహసిల్దార్ బషీరో ద్దీన్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం,భూపతిపూర్ లో 6వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో అడ్మిషన్ల కొరకై దరఖాస్తుల ఆహ్వానం

**సుల్తానాబాద్,మే 03(జనంసాక్షి) :**
కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, భూపతిపూర్ మండలం సుల్తానాబాద్ లో 6వ తరగతి ,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఈసి, ఎంపీడబ్ల్యూహెచ్, ఇంగ్లీష్ మీడియంకోర్సు లలో సీట్ల కొరకు అడ్మిషన్స్ ప్రారంభమైనవి.5వ తరగతి పూర్తి చేసిన బాలికలు 6వ తరగతి అడ్మిషన్ల కొరకు, పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కొరకు 5 తేదీ నుండి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలను సందర్శించి దరఖాస్తులు అందజేయాలని.మరింత సమాచారం కొరకు 9963471638 లో సంప్రదించగలరని విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఎం. స్వప్న తెలియజేశారు.



## ఆర్జీ-2లో ఐఎన్టీయూసీ 78వ ఆవిర్భావ వేడుకలు

**యైటింక్లయిన్ కాలని మే 03 (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో ఐఎన్టీయూసీ 78వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం డివిజన్‌లోని గనులు, ప్రాజెక్టు, విభాగాల్లో జెండా ఆవిష్కరించి సంబురాలు జరుపుకున్నారు. యూనియన్ కార్యాలయంలో డివిజన్ ఉపాధ్యాక్షుడు బీ. శంకర్‌నాయక్ జెండా ఆవిష్కరించారు, సివిల్ విభాగంలో జెండా ఆవిష్కరించారు. కార్మికుల శ్రేయస్సుకై, అనుక్షణం పనిచేసి, ఎన్నో హక్కులను సాధించి, అండగా ఉండి సమస్యలపై పోరాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చుటకు పై నాయకుల, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిరంతరం అందుబాటులో ఉండి పనిచేస్తామన్నారు. ప్రాజెక్టు ఫిట్ సెక్రటరీ కొంగర రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త సత్యనారాయణ రెడ్డి, ఐరెడ్డి సంపత్ రెడ్డి, ఎస్. లింగమూర్తి, వి. విజయమోహన్, సాలిగాం మల్లేష్, మేకల శ్రీనివాస్ తోకల సమ్మయ్య, బర్ల రవీందర్, చిలుముల అవినాష్, ప్రణయ్ భాస్కర్, కర్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్జీ-3 ఓసీపీ-1 సైట్ కార్యాలయంలో...**
ఓసీపీ-1 ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో 78వ ఐఎన్టీయూసి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐఎన్టీయూసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం గని ఆవరణలో ఐఎన్టీయూసీ జెండా గడ్డం తిరుపతియాదవ్ ఎగరవేసి మాట్లాడారు. కార్మికుల కోసం యూనియన్లను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేస్తున్న ఐఎన్టియూసి యూనియన్ నేడు తెలంగాణ ప్రభుత్వం, మంత్రివర్యులు శ్రీధర్ బాబు అండదండలతో కాంట్రాక్ట్ కార్మికులకు 5వేల బోనస్ ఇప్పించడమే కాకుండా, అన్ని రకాల కార్మిక వర్గం శ్రేయస్సుకోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు జీ. వెంకటస్వామి, యం.ప్రభాకర్ రెడ్డి, ఆరిఫ్, రవికుమార్, రాంచందర్‌రావు, కొలిపాక సారయ్య, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

**ఓసీపీ-1 సీహెచ్‌పీ లో...**
ఓసీపీ-1 సీహెచ్‌పీ ఆవరణలో 78ఆవిర్భావ దినోత్సవం సీహెచ్‌పీ ఫిట్ సెక్రటరీ బీ. కిషన్ నాయక్ జెండా ఎగరవేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ....నాటి నుండి అనుక్షణం పనిచేస్తూ, ఎన్నో హక్కులను సాధించి, ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉండే ఐఎన్టియూసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐఎన్టియూసి కుటుంబ సభ్యులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు ఆకుల మల్లయ్య, పెద్ది సమ్మయ్య నరేష్. రామకృష్ణ. ప్రసాద్ రావు, కిషన్, చంద్రమొగిలి, బాషా మియా, వెంకటేశ్వర్లు సంజీవ్, విద్యాసాగర్, రాజారామ్, సంపత్ రావు, లింగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ క్లరికల్ పరీక్షలు వెంటనే నిర్వహించాలి

**-ఏఐటీయూసీ ఆర్జీ-2 బ్రాంచి కార్యదర్శి రవీందర్**

**యైటింక్లయిన్ కాలని మే 03 (జనంసాక్షి):**



జూనియర్ అసిస్టెంట్ క్లరికల్ గ్రేడ్ పరీక్ష గత ఒక సంవత్సరం నుండి వాయిదా పడుతూ వస్తోందని,ఇప్పటికే డిపార్ట్మెంట్‌లలో క్లర్కుల కొరత తీవ్రంగా ఉందని వెంటనే జూనియర్ అసిస్టెంట్ పరీక్షను నిర్వహించాలని ఏఐటీయూసీ ఆర్జీ-2 కార్యదర్శి జీగురు రవీందర్, బీ.శ్యాంసన్, ఎల్.ప్రకాష్, బీ. అన్నారావు, జీ. సాంబశివరావు, సీహెచ్. మహేందర్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంవత్సరంలో చాలా మంది క్లర్కులు మెడికల్ బోర్డు, సూపరేనువేషన్ ద్వారా ఉద్యోగ విరమణ పొందడం జరిగిందన్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న క్లర్కులు రెండు సీట్లు ఒక్కరే నిర్వహించడం వలన అధిక పనిభారంతో తీవ్రంగా కష్టాలు ఎదుర్కొంటున్నారని, అలాగే కార్మికులకు సంబందించిన ప్రమోషన్‌లు, వారసత్వ ఉద్యోగాలు, టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు ఆలస్యం కావడం వలన కార్మికులు ఆర్థికంగా నష్టపోవడం పోతున్నారని, అలాగే క్లర్కుల స్థానంలో జనరల్ అసిస్టెంట్‌లను వాడుతు వారికి ఏవిధమైన యాక్టింగ్ ఇవ్వకపోవడం వలన వారు కూడా ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని, ప్రమోషన్స్ లేకుండా నష్ట పోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు అలోచించి త్వరగా పరీక్షను నిర్వహించాలని అభ్యర్థులు కోరారని తెలిపారు.